# బిందుసేద్యం.. రైతుకు లాభం



బిందుసేద్యం ద్వారా పంట సాగు

- బిందు, తుంపర సేద్యంవైపు మొగ్గు
- నీటికొరతకు పరిష్కారం మార్గం

చిన్నంబావి: వ్యవసాయరంగంలో వస్తున్న ఆధునిక పోకడలను రైతులు అనుకరిస్తున్నారు. సులభపద్ధతిలో వ్యవసాయం చేయడం తక్కువఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తక్కువనీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసుకునేందుకు తుంపర సేద్యం ఎంతో దోహదపడుతోంది. సాగునీటి ఎద్దడి ఉండే మెట్ట ప్రాంతాల్లో తుంపరసేద్యం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా మెట్టప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను గడించే అవకాశం ఉంది. ఆరుతడి పంటలైన వేరుశనగ, పప్పుశనగ, మొక్కజొన్న, మినుములు, కందులు, పెసర కూరగాయలు తదితర ఆకుకూరల పంటలను తుంపర సేద్యం ద్వారా విరివిగా పండించొచ్చని వ్యవసాయధికారులు చెబుతున్నారు. తుంపరసేద్యం, డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకం ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చు. డ్రిప్ విధానంలో పంటలోని ప్రతిసాలుకు పైపును అమర్చి ఒక్కో చుక్కనీరు మొక్కమొదలో పడేలా చేయడం స్ప్రింకర్ల విధానంలో పంటలో పెద్దపైపులు వేసి హెడ్ ద్వారా నీటిని విరజిమ్మి పంటలకు నీరందిస్తోంది.

**తక్కువ ఖర్చుతో ఏర్పాటు**

తుంపరసేద్యంలో భాగంగా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ఖర్చు కూడా తక్కువగానే అని చెప్పవచ్చు. ఎకరం భూమిలో పంట సాగు కోసం స్ప్రింక్లర్ల పైపులను కొనుగోలు చేసేందుకు రూ.5 వేల నుంచి రూ.5,600 వరకు ఖర్చవుతోంది. రెండెకరాలకు రూ.6వేల నుంచి రూ.7వేల వరకు మూడు ఎకరాలకు రూ.9వేల వరకు ఖర్చు అవుతుంది.పైపుల సైజులను బట్టి ఖర్చులోను తేడాలుంటాయి. అయితే రైతులు కొనుగోలు చేసిన స్ప్రింక్లర్ పైపులు హెడ్‌వాల్వ్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. ఎక్కువరోజులు అవాంతరం లేకుండా పంటలకు నీటిని అందిస్తాయి.

**బిందు, తుంపరసేద్యంతో లాభాలు**

తుంపరసేద్యం వల్ల పంటపొలాల్లో పొలం గట్లు, కాల్వలు, మడులు చేయాల్సిన అవసరం ఉండదు. దీంతో రైతులకు ఉన్న భూమి విస్తీర్ణం మొత్తం పంట సాగు చేయవచ్చు. సంప్రదాయ నీటిపారకం విధానంతో పొలం గట్లు, కాల్వగట్లకు 35శాతం నీరు వృథాగా పోతోంది. స్ప్రింక్లర్ల వాడకంలో నష్టం ఏ మాత్రం ఉండదు. సాగుచేసిన పంటకు ఈ నీటిని తరచూ అవసరమైన పరిమాణంలో ఇవ్వడం వల్ల పంట ఏపుగా పెరిగి దిగుబడులు కూడా సాధారణం కంటే 5నుంచి 20 శాతం వరకు అదనంగా వస్తాయి. తుంపరసేద్యం వల్ల ఎగుడు, దిగుడు ఉన్న పంట పొలాల్లో కూడా పంటలను పండించొచ్చు. డ్రిప్ సిస్టం ద్వారా పండ్లతోటలను విరివిగా పెంచుకునే అవకాశం ఉంది. బిందుసేద్యం ద్వారా 30 నుంచి 40 శాతం ఎరువులుల కూడా ఆదా అవుతాయి. భూమికోతకు గురి కాకుండా భూసారం కోల్పోకుండా పంటకు చీడపీడలు రాకుండా ఉంటుంది.

**దిగుబడి పెరిగింది**



బిందుసేద్యంతో పంట దిగుబడి బాగా వస్తుంది. మా ప్రాంతం చివరి ఆయకట్టు కావడం నీటి కొరత ఎక్కువగా ఉండటంతో నీటిని పొదుపుగా వాడుకునేందుకకు బిందు, తుంపర సేద్యం ఎంతో ఉపయోగపడుతుంది. అధికంగా రైతులు కూడా ఇదే విధానానన్ని పాటిస్తే భూగర్భజలాలు మరింత పెరుగుతుంది.

–సుధాకర్‌నాయుడు, గూడెం గ్రామం

## ముగిసిన హజ్రత్ ఉర్సు

మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక ప్రార్థనలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, సాహెబ్‌లు, భక్తులు

ఆత్మకూర్: గత రెండు రోజులుగా పట్టణంలో జరుగుతున్న హజరత్ సయ్యద్ షా సాహెబ్ రహ్మతుల్లా అలై, సయ్యద్ మౌలాన సాహెబ్ రహ్మతుల్లాఅలై ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. ఉదయం నుంచి రాత్రిదాక ప్రముఖ గాయకులు గఫూర్, అమర్‌మాస్టర్ ఆధ్వర్యంలో ఖవ్వాలీ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఖత్మేఖురాన్, ఫాతేహా, దీపారాధన, కార్యక్రమాల్లో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. మధ్యాహ్నం దర్గా ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం యువకులు గలీఫ్, చాదర్‌ను పురవీధుల గూండా ఊరేగించి దర్గాకు చేర్చారు.

**మంత్రి వాకిటి ప్రత్యేక ప్రార్థనలు**

ఉర్సు సందర్భంగా రాష్ట్ర పశువర్ధక, యువజన, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్రగీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేషం నాగరాజుగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రహ్మతుల్లా, వట్టెంషరీఫ్ పీఠాధిపతి ఖాజబాబా చిస్తీ మీర్జాయి ముఖ్యఅతిథులుగా హాజరై ఫాతేహా, ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ప్రముఖ పుత్రాలు శలాలు గుచ్చుకుని చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్, నల్గొండశ్రీను, తులసిరాజ్, నిర్వాహకులు ఎక్బాల్ బిన్‌సయ్యద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి: కాంగ్రెస్‌పార్టీ అంటేనే వెనుకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం ఉదయం జిల్లాకేంద్రంలోని రెండోవార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే కాలనీవాసులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 19 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని.. పేదలకు కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన ఘనత తమకే దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని భవనాలు నిర్మించి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందని, జనం మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మార్నింగ్ వాక్ అంటే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని పరిష్కరించడమని, భవిష్యత్‌లో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాగ మహేష్, తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూధన్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్యంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ‘స్థానికం’లో సత్తాచాటుదాం : బీఆర్‌ఎస్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్యేతో పాటు చిట్టెం సుచరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్ర ప్రజలందరికి న్యాయం జరిగిందని, రైతులు రాజులుగా బతికారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజాపాలన అందిస్తామని ప్రగల్భాలు పలికి అధికారం చేపట్టిన తర్వాత ప్రజాసంపదను దోచుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల ఊసే లేదని, తాగు, సాగు నీరందించే జూరాల ప్రాజెక్టుపై కనీస అవగాహన లేదన్నారు. ఈ సందర్భంగా గుంటిపల్లి మాజీసర్పంచ్ భర్త ప్రకాష్ కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బంగారు శ్రీనివాసులు, విరేశ లింగం, మాజీ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోటేష, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చెన్నయ్య, మండ్ల రామకృష్ణ, గడ్డమీది శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



సభ్యత్వాలను అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

వీపనగండ్ల: ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా అందాల్సిన రెండో పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్‌దిన్నె, సంగినేనిపల్లి గ్రామాల్లోని పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25ను సవరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. కులగణణ సర్వేలో అదనపు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రావాల్సిన పారితోషికం డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, స్వామి, శ్రీనివాసులు, రామకృష్ణ, దేవేంద్రం, జితేందర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మొక్క నాటిన వారే సంరక్షణ చేపట్టాలి



మొక్కను నాటుతున్న ప్రిన్సిపాల్ రఘునందన్

వనపర్తిటౌన్: మొక్కనాటిన వారే వాటిని సంరక్షణ చేపట్టాలని ప్రిన్సిపాల్ రఘునందన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మై భారత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ప్రిన్సిపాల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్యనైజేషన్ వ్యవస్థాపకుడు అరవింద్ మాట్లాడుతూ.. ఎవరి మొక్కకు వారు బాధ్యత వహిస్తూ మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజేందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ధామ్‌సింగ్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసాచార్యులు

పాన్‌గల్: తెలంగాణ ధూప, దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బుసిరెడ్డిపల్లికి చెందిన శఠగోపం శ్రీనివాసాచార్యులు నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ధూప, దీప నైవేద్య అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పెరంబుదూరు శ్రీకాంతాచారి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పెన్నా మోహన్‌శర్మ సమక్షంలో వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయ ప్రధాన అర్చకుడు, అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్, ధూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి తనకు అవకాశం కల్పించడంపై అర్చక సమాఖ్య పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల హక్కుల సాధన, అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## చెత్తను పారబోస్తే చర్యలు తప్పవు

ఆత్మకూర్: స్వచ్ఛతకు ప్రజలందరూ సహకరించాలని, ఆరుబయట చెత్తను పారబోస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ శశిధర్ అన్నారు. గురువారం పురపాలికలో వార్డుల అధికారులు, కార్మికులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ సురేందర్‌గౌడ్, ఝాన్సీరెడ్డి, అనూష తదితరులు ఉన్నారు.

## డీఏలను మంజూరు చేయాలి

అమరచింత: ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీని అమలుపర్చాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఉమాశంకర్, కోట్ల కృష్ణయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## డిజిటల్ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ మల్లు రవి



డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న ఎంపీ,కలెక్టర్, ఎమ్మెల్యే

వనపర్తి: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్‌ఆర్‌లో భాగంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్‌సాగర్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి పాల్గొన్నారు.

**ఉపాధిశిక్షణలతో యువత నైపుణ్యాలు సాధించాలి**

యువతకు ఉపాధిశిక్షణ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం యుబీఐ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిశిక్షణ సంస్థను ఎంపీ ప్రారంభించి మాట్లాడారు. యువత శిక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, డీఆర్‌డీవో ఉమాదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సీజీఎం భాస్కరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- ఎస్పీ రావుల గిరిధర్



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

కొత్తకోట రూరల్: మంచి లక్షణాలతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో 'కొత్తకోట ప్యూపిల్స్ స్కూల్' లో ఈనెల 1న పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాడ్జీలు, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మంచిలక్షణాలతో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల చైర్మెన్ డాక్టర్ రాజవర్ధన్‌రెడ్డి ఎస్పీని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, డైరెక్టర్ చంద్రహాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల హక్కుల యోధుడు పండగ సాయన్న



కొత్తకోటలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు

కొత్తకోట: బహుజనుల హక్కులకోసం పోరాడిన మహానాయకుడు పండగసాయన్న జయంతిని గురువారం పట్టణంలో చౌరస్తాలో బీసీ కులసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ బీసీ కులాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ కులసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ మాట్లాడుతూ.. ఆయన ఆశయాలను, ప్రజల కోసం చేసిన త్యాగాలను గుర్తుచేశారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేసిన తరువాతనే నిర్వహించాలన్నారు. లేనియెడల బీసీకుల సంఘాల ప్రజలందరూ కలిసి పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటన్నగౌడ్, నరేందర్‌సాగర్, స్టార్ బాలు, కిషన్‌నాయక్, చాపల భాస్కర్, టీజీ. మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన




వనపర్తి రూరల్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చిట్యాల ఎంజేపీ గురుకుల పాఠశాల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్‌జడ్జి రజని పాల్గొని పలు చట్టాలు, మోటార్ వెహికల్‌యాక్ట్, పోక్సోయాక్టు, బాల్యవివాహాల నిర్మూలన, న్యాయసేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఆర్‌పై నదీమా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ గురువయ్యగౌడ్, కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

అమరచింత: మంత్రి వాకిటి శ్రీహరి మండల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో కొత్త తరగతి గదులను నిర్మించాలన్నారు. సమావేశంలో విజయ్, కురుపన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



కొత్తకోట: ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా పట్టణంలోని రెండోవార్డులో గురువారం కాంగ్రెస్ నాయకులు ఇళ్ల స్థలాలకు ముగ్గులువేసి భూమిపూజ చేశారు. ఎంపికైన లబ్ధిదారులు గద్వాల మానస, రజిత, సరోజ స్థలాల్లో భూమిపూజల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

కొత్తకోట రూరల్: ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదల సొంతింటి కళను నిజం చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమడబాకుల గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి సహకారంతో అన్ని గ్రామాల్లో 20 నుంచి 30 ఇళ్ల వరకు మంజూరయ్యాన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి, వెంకటయ్య, మోహన్‌గౌడ్, శంకర్ ఉన్నారు.

## సీఎం సభకు భారీగా తరలిరావాలి

వీపనగండ్ల: సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం జటప్రోల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేసేందుకు సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. సభకు అధికసంఖ్యలో మండల ప్రజలు పాల్గొనాలని మండల కాంగెస్ పార్టీ అధ్యక్షుడు బీరయ్యయాదవ్, నారాయణరెడ్డి, కృష్ణయ్య, వెంకటేశ్, బాల్‌రెడ్డి తదితరులు కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామం మాజీ సర్పంచ్ పాపన్ననాయుడు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ విక్రంగౌడ్, హరికుమార్‌రెడ్డి, సహదేవుడు, కృపాకర్ రెడ్డి, మహేష్‌కుమార్‌రెడ్డి, రాజ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామం వద్ద గురువారం ఎంపీఐ వాసుదేవ రావు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇసుకను తీసుకొని వస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేయగా అనుమతులు లేకపోవడంతో అయిదు ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## క్లుప్తంగా

### ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



పాన్‌గల్: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని శాగాపూర్, చిక్కేపల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు నాగరాజు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ నీటితో సంపూర్ణ ఆరోగ్యం



పాన్‌గల్: విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛమైన నీరే మంచిదని కమ్యూనిటీ అభివృద్ధి ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని దావాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో జయచల్లా సహకారంతో తాగునీటి శుద్ధి కేంద్రాన్ని హెచ్‌ఎం కురుమూర్తినాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ వెంకటయ్యయాదవ్, యుగంధర్‌గౌడ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి



వనపర్తి రూరల్: మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన రాత పుస్తకాలను గురువారం హెచ్‌ఎం చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచిత్రకుమారి, శిరీషా, జితేందర్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దాతలు పుస్తకసామగ్రి ఇవ్వడం అభినందనీయం**

వీపనగండ్ల: దాతలు విద్యా సామగ్రి అందజేయడం అభినందించదగ్గ విషయమని ఎంఈఓ నర్సింహులు అన్నారు. మండలకేంద్రంతో పాటు గోవర్ధనగిరి గ్రామంలో 9, 10వ తరగతి విద్యార్థులకు హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాతపుస్తకాలు, బ్యాగులను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం భానుప్రకాష్, హెచ్‌ఎం మంజులాదేవి, ఉపాధ్యాయులు కురుమయ్య, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

### కొర్లకుంటలో వీధి దీపాలు ఏర్పాటు

వీపనగండ్ల: మండలంలోని కొర్లకుంట గ్రామంలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గమనించిన గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయక్ వీధిలైట్లను అందజేశారు. రాత్రివేళలో పడుతున్న ఇబ్బందులను గమనించి 15 ఎల్‌ఈడీ బల్బుల తోపాటు అవసరమైన విద్యుత్ సామగ్రి అందజేసినట్లు గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వితరణ దాతకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కొత్తకోట: పురపాలిక పరిధిలో 15మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్‌జే. బోయేజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసుల ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డా.పీజే.బాబు, వేముల శ్రీనివాసులు, లక్ష్మయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్‌పాం సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

వనపర్తి రూరల్: మరింతగా ఆయిల్‌పాం సాగు విస్తీర్ణత పెంచాలని జిల్లా ఉద్యానశాఖాధికారి విజయభాస్కర్ అన్నారు. మండలంలోని కడుకుంట్ల గ్రామంలో గురువారం ఫ్రీ యూనిక్ ఆయిల్‌పాం నర్సరీలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని అధికారులకు ఆయిల్ పాం తోటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

